www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com




akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 99 | ఆదివారం 19, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## సైఫ్‌పై పదేపదే దాడి చేశాడు : కరీనాకపూర్

వివరాలు 2లో.

సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన ఘటన గురించి కరీనా కపూర్ పోలీసులకు వివరించింది. ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. దూకుడుగా దాడి చేసినట్లు ఆమె చెప్పింది. అయితే ఆ దుండగుడు ఇంట్లో ఉన్న ఆభరణాలను టచ్ చేయలేదని తెలిపింది.



## 'రండి ఇద్దరం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం

వివరాలు 2లో.

మంచు కుటుంబంలో వివాదాల ఎపిసోడ్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే కేసుల పరంపరం కొనసాగుతుండగా.. తాజాగా మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. వివాదానికి ఎండ్ కార్డ్ వేసేలా ఈ ట్వీట్ ఉంది.



# సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై చర్చ

- సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్
- మంత్రి గ్రేస్ పు హైయిన్‌తో భేటీ
- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై సమావేశం

2లో

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ పు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు.





## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :



తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.

## ముడా కుంభకోణం కేసు

### సిద్దరమాయ్య ఆస్తులకు ఇడి అటాచ్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఈడి దాడికి దిగింది. సిద్ధరామయ్య, ఇతరులకు చెందిన దాదాపు రూ.300 కోట్ల విలువైన 140 యూనిట్లకు పైగా స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడి తెలిపింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపుల్లో జరిగిన అవతవకలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి ఈడి దాడికి దిగడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న వివిధ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయినట్లు ఈడి ఓ ప్రకటనలో తెలిపింది.

## అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర

మాజీ మంత్రి హరీశ్‌రావు

2





కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు.

వార్త 2లో

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

2



## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ

ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోదీ



## ఢిల్లీలోని అద్దెవారికి తాగునీరు, విద్యుత్ ఉచితం : కేజ్రీవాల్

వార్త 2లో

## తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

### రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.



## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

వార్త 8లో

# సైఫ్‌పై పదేపదే దాడి చేశాడు : కరీనాకపూర్

ముంబై, అక్షిత ప్రతినిధి :

సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన ఘటన గురించి కరీనా కపూర్ పోలీసులకు వివరించింది. ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. దూకుడుగా దాడి చేసినట్లు ఆమె చెప్పింది. అయితే ఆ దుండగుడు ఇంట్లో ఉన్న ఆభరణాలను టచ్ చేయలేదని తెలిపింది. బాంద్రా అపార్ట్‌మెంట్‌లో జరిగిన అటాక్ గురించి పోలీసులకు ఆమె తెలియజేసింది. సైఫ్‌తో ఘర్షణ జరిగిన సమయంలో ఆ వ్యక్తి చాలా దూకుడుగా వ్యవహరించినట్లు చెప్పింది. పదేపదే సైఫ్‌పై అటాక్ చేయడాన్ని చూశానని కరీనా తెలిపింది. సైఫ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకే ప్రియార్టీ ఇచ్చినట్లు పేర్కొన్నది. దాడి తర్వాత దుండగుడు పారిపోయాడని, విలువైన వస్తువుల్ని ఏమీ తీసుకెళ్లలేదని కరీనా తెలిపింది. పిల్లలు తైమూర్, జెహంగిర్‌ను రక్షించే ఉద్దేశంతో ఖాన్ ప్రతిదాడి చేసినట్లు ఆమె చెప్పింది. జెహంగిర్ వద్దకు దుండుగడు చేరుకోలేకపోయాడని, ఆ టైంలో ఖాన్‌పై పలుమార్లు అతను అటాక్ చేసినట్లు ఆమె తెలిపింది. దాడి తర్వాత చాలా ఆందోళనకు గురయ్యానని, అందుకే సోదరి కరిశ్మా తనను ఆమె ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపింది.

# 'రండి ఇద్దరు కలిసి కూర్చొని మాట్లాడుకుందాం

### ఇంకా కొలిక్కిరాని మంచు కుటుంబం వివాదాలు

### తాజాగా విష్ణును ఉద్దేశిస్తూ మనోజ్ ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మంచు కుటుంబంలో వివాదాల ఎపిసోడ్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే కేసుల పరంపరం కొనసాగుతుండగా.. తాజాగా మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. వివాదానికి ఎండ్ కార్డ్ వేసేలా ఈ ట్వీట్ ఉంది. చర్చలకు అన్న విష్ణును ఆహ్వానిస్తూ మనోజ్ ట్వీట్ చేశాడు. 'రండి ఇద్దరు కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను. ఏ ప్లేస్‌కైనా వస్తాను. ఎవరినో అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యకు ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం.' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. ఇక శుక్రవారం నాడు ఒక ట్వీట్ చేసిన మనోజ్.. అందులో షాకింగ్ కామెంట్స్ చేశాడు. "కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణం రాజు మాదిరిగా సింహం అవ్వాలని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది. ఈ విషయం నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావ్' అని పోస్ట్ చేసిన మనోజ్.. ఆ పోస్టుకు విష్ణును ట్యాగ్ చేశాడు.

# అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

### తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర

### మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

### మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం

### దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷–డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు.

# ఢిల్లీలోని అద్దెవారికి తాగునీరు, విద్యుత్ ఉచితం : కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో ఎన్నికల హామీ ప్రకటించారు. ఢిల్లీలో నివసించే అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'మేం ఢిల్లీ నివాసితులకు ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీరు అందించాం. అయితే అద్దెదారులకు ఈ ప్రయోజనాలు లభించకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వం ఏర్పడితే, అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, తాగు నీరు అందించే వ్యవస్థను ప్రవేశపెడతాం' అని అన్నారు. కాగా, ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది అద్దెదారులు పూర్వాంచల్‌కు చెందినవారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. వారిలో చాలా మంది చాలా పేదవారని చెప్పారు.

# సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై చర్చ

### సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

### మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ

### తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై సమావేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :





సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ

### ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్ర్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వృర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

### వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

: ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పరిమెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

### సింగపూర్ పర్యటనలో

### పారిశ్రామికవేత్తలతో చర్చలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. ÷మీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ÷ూష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ÷–రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

### వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత

### లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే

### బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్ే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# కొమురవెల్లి శ్రీ మల్లన్న స్వామి జాతరకు పటిష్టమైన బందోబస్తు





**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి ఆదివారం పట్నం వారం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది. మొదటి ఆదివారం పట్నం వారం సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలను దర్శన ప్రాంతాలను, వీఐపీ పార్కింగ్ జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను,పరిశీలించిపోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలుచేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు, ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా చేర్యాల సిఐ, హుస్నాబాద్ ఏసిపి, కొమురవెల్లి ఎస్ఐ లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఎగ్జిట్ వైపు నుండి ఎవరిని కూడా దర్శనానికి పంపవద్దని సూచించారు. క్యూలైన్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు నిర్వహించే అధికారులు సిబ్బంది రిలీవర్ వచ్చేంతవరకు ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్ళకూడదని సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది రోడ్లపై వాహనాలు నిలపకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూపార్కింగ్ ప్రదేశాలకు పంపించాలని సూచించారు. దొంగతనాలు పిక్ ప్యాకెట్టింగ్ జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24%శ%7 నిఘా ఉంచాలని సూచించారు. బందోబస్తు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి అకామిడేషన్ మరియు భోజన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. మొదటివారం పట్నం వారం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగింది

1. టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా
2. తోటబావి పట్నం వేసే ప్రదేశం రెండవ సెక్టార్
3. పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగింది.

ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది. కంట్రాల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుంది. అడిషనల్ డీసీపీలు2, ఎసిపిలు04, సిఐలు14, ఎస్ఐలు28, ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, మహిళ హెూంగార్డులు,బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 510, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకోసం నిరంతర పోరాటం

### తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయు) సభ్యత్వాలు నమోదు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు జర్నలిస్టు సంఘం కార్యాలయం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పాల్గొని వర్కింగ్ జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కృషి చేస్తుందని అక్రిడేషన్ హెల్త్ కార్డ్ ఇన్సూరెన్స్ నివేషణ స్థలాలు జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమం అభివృద్ధి అందించేందుకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకొనుటకు నిరంతరం కృషి చేస్తుందని వక్తలు అన్నారు సభ్యత్వాల అనంతరం మండల జిల్లా రాష్ట్ర బాధ్యులను ఎంపిక చేయడం జరుగుతుందని మొదటగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని అనంతరం వివిధ మండల జిల్లా రాష్ట్రస్థాయి బాధ్యులను నియమిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న బాధ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం సీనియర్ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్రఉపాధ్యక్షులు గాడిపల్లి మదు,కమిటీ సభ్యులు వేణుమాధవ్ కంకణాల సంతోష్, సీనియర్ నాయకులు పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి ,నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా జర్నలిస్ట్ నాయకులు డా, పాలడుగుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు కు శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ను శనివారం రోజు మేడ్ ప్లస్ శ్రీనివాస్, సయ్యద్ ముజిబ్ ల తో కలిసి మియాపూర్ డివిజన్ కు చెందిన బిఆరెస్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నారం దర్గా లో మొక్కులు చెల్లించుకున్న సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా లో ప్రసిద్ధి గాంచిన అన్నారం షరీప్ దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారం దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా మత పెద్దలు సిపి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ మొక్కులు చెల్లించుకుని ఉత్సవాల బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ తో పరిశీలించారు. పోలీస్ కమిషనర్ వెంట పోలీస్ అధికారులు, దర్గా పెద్దలు వున్నారు.

## టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఉప్పుగండ్లను పరామర్శించిన ఎర్నేని

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణానికి చెందిన టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఇటీవల కారు ప్రమాదంలో గాయపడగా ఈరోజు ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏర్నేని వెంకటరత్నం బాబు పరామర్శించినారు ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని కుటుంబాన్ని ధైర్యంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు వేమూరి విద్యాసాగర్ పోటు కోటేశ్వరరావు నలజాల శ్రీనివాసరావు అప్పారావు బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు పాల్గొన్నారు



## మేమెంతో... మా కంత వాటా కావాలి



### బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా కమిటీ నియామకం

### పత్రాలను అందజేసిన బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజుల ఇరువురి చేతులు మీదుగా నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొమ్మరాజు నాగమణి, నల్లగొండ జిల్లా కార్యదర్శి చెవుల వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ పట్టణ కార్యదర్శిగా నక్క వెంకన్న లను అధికారికంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ రిజర్వేషన్ల ద్వారా



స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిసి అభ్యర్థులకు మా బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్లని గెలిపించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ... బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, కొమ్మరాజు నాగమణి, వెంకటేశ్వర్లు, నక్క వెంకన్న, బంటు దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

### ఓయూలో సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**ఉస్మానియా యూనివర్శిటీ, అక్షిత ప్రతినిధి :**

సామాజిక న్యాయానికి ఆద్యుడు, వెండితెర రారాజు, మాజీ ముఖ్యమంత్రి ,తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 29వ, వర్ధంతిని శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీహెచ్డీ స్టూడెంట్ తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిమ్న వర్గాలు, యువకులు రాజకీయ అవకాశాలు కల్పించిన గొప్ప రాజనీతిజ్ఞుడు అంటూ కొనియాడారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి , రూ 2 రూపాయలకి కిలో బియ్యం , పేద విద్యార్థుల ఉచిత మధ్యాహ్నం భోజన పథకం తీసుకు వచ్చిన సంక్షేమ స్వప్నికుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోఓయూ ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మహేష్ ,రాము, సాయి, సింధు, వినయ్ , బి.మహేష్ ,ప్రశాంత్, ప్రాణీత్ ,తాన్వేష్ , విష్ణు ,మహేష్ ,రాకేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహానగరం దద్దరిల్లాలి

### ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేరీగా మట్టపల్లి మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పొట్టేపంగు సతీష్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు మీసాల చంటి మాదిగ,ప్రధాన కార్యదర్శి తేళ్ళ గోపి మాదిగ,కోశాధికారి పోలే మురళి మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 ఏండ్లగా సుదీర్ఘగా పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు,ఎన్నో అవమానాలుఎ దుర్కొన్నరు ఆయన పడిన కృషి ఫలితమే ఈనాడు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పును ఇవ్వడం జరిగిందని, సుప్రీంకోర్టు అనుకూల తీర్పునివ్వడంతో ఎన్నో ఏండ్ల నుంచి దాని ప్రతి ఫలం అనుభవిస్తున్న మన మాల సోదరులు వర్గీకరణను అడ్డుకోవటం కోసం ఎన్నో ఎత్తులు వేస్తూ అధికార బలం,అంగబలం తో వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ తలపెడుతున్న ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు- వేలగొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని,వాళ్లు వేసే ఎత్తులను,చిత్తూ చేయాలని యువకులు,మాదిగ పెద్దలు, మాదిగ జాతి బిడ్డలు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘం నాయకులు పెద్ద ఎత్తున కదిలి రావాలని,మన డప్పు చప్పుళ్ల తో హైదరాబాద్ మహానగరం దద్దరిల్లిపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం జె ఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీంద్ర మాదిగ,పుట్టెపొంగు వీరబాబు,రెడపంగు లజర్, పొట్టేపంగు సైదులు,తేళ్ళ విజయ్, నాగేష్, లక్ష్మణుడు,రవి,వీరబాబు,నాగరాజు,శ్రీకాంత్, వెంకన్న, పుష్పరాజు,జకర్, యువకులు,మాదిగ పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బోడ సునిల్ మాదిగ జన్మదిన వేడుకలు



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు అరుణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, మాధారం గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి పరుశురాం శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సాగే పోరాటంలో ముందుకు సాగాలని అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఎస్సి వర్గీకరణను చేపట్టాలని అందుకు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపెట్టె లక్ష డబ్బుల కార్యక్రమాని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## బచ్చన్నపేటలో మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన...!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్న పేట మండల కాంప్లెక్స్ వద్ద ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ నిర్మాణ పనులకు... శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి... ముఖ్య అతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సంబదింత అధికారులకు ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు... బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# మద్రాస్ హైకోర్టు తీర్పు హిందూత్వ

# మనువాదులకు చెంపపెట్టు!

ఉన్నది ఉన్నట్లు చెప్పినా తమ మనోభావాలను దెబ్బ తీశారంటూ దెబ్బలాటలకు దిగుతున్న పరిస్థితి. తరతరాలుగా జరుగుతున్నదే. భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని నాటి క్రైస్తవ మతగ్రంథాలు, జ్యోతిష గ్రంథాలు చెప్పినది వాస్తవం కాదని సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదని నిరూపించిన ఖగోళ శాస్త్రజ్ఞుడు నికోలస్ కోపర్నికస్‌పై ఐదు వందల సంవత్సరాల క్రితమే నాటి క్రైస్తవ మతవాదులు దాడి చేశారు, మూరు?డని నిందించారు. చరిత్రలో ఏ మతవాదీ నిజాన్ని అంగీకరించిన దాఖలా లేదు. మన దేశంలో హిందూత్వ, ఇస్లామిక్, క్రైస్తవ మతవాదులు దానికి అతీతులు కాదు. అలాంటి వారికి 2025 జనవరి మొదటి వారంలో మద్రాస్ హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చింది.



తమిళనాడులో విడుతలై చిరుతాయిగల్ కచ్చి (విసికె) అనే పార్టీ ఎంపీ తిరుమావళవన్. అతని మీద 2020లో ఒక ప్రైవేటు కేసు నమోదైంది. అదేమిటంటే పెరియార్ అనే యూట్యూబ్ ఛానల్‌లో ఫిర్యాదుదారు ఒక కార్యక్రమాన్ని చూశారు. తిరుమావళవన్ మరొక వ్యక్తితో కలసి హిందూ మహిళల గురించి బహిరంగంగా చెప్పిన మాటలు వారి స్థాయిని దిగజార్చేవిగా ఉన్నాయని, వారి గురించి ఒక తప్పుడు కథనాన్ని చెప్పారని, వాటిని విని ఒక హిందువుగా అవమానకరంగా భావించానని, తన మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నందున తగిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నది కేసు సారం. ఆ కేసులో పసలేదని దాన్ని కొట్టివేయాలంటూ తిరుమావళవన్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దాని మీద విచారణ జరిపిన న్యాయమూర్తి పి.వేలుమురుగన్ కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కరోనా సమయంలో 'పెరియార్–భారత రాజకీయాలు' అనే అంశంపై యూరోపియన్ పెరియార్ అంబేద్కర్ కామ్రేడ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో తిరుమావళవన్ ప్రసంగించారు. దానిలో మనుస్మృతిలో ఉన్న కొన్ని అంశాలను ప్రస్తావించారు. అవి తమ మనోభావాలను దెబ్బ తీశాయన్నది కేసు. అయితే తిరుమావళవన్ మనుస్మృతిలో ఉన్న అంశాలను ప్రస్తావించి వాటికి అర్థం చెప్పారు. తానుగా కొత్తగా చెప్పిందేమీ లేనందున ఎలాంటి చర్య తీసుకోనవసరం లేదంటూ న్యాయమూర్తి కేసును కొట్టివేశారు. తిరోగామి భావజాలం గురించి గతంలోనే అనేక మంది చీల్చి చెండాడారు. వాటిని పునశ్చరణ చేయవచ్చు, మరింతగా వివరించవచ్చు. అంతే కాదు ఈ తీర్పుతో ఒకటి స్పష్టమైంది. ఎవరినీ కొట్టావద్దు తిట్టావద్దు, పురాతన సంస్కృత గ్రంథాల్లో ఉన్న వాటి అసలు అర్థాలను చెబుతూ వాటిని జనంలోకి మరింతగా తీసుకువెళితే చాలు. ముంజేతిని చూసుకొనేందుకు అద్దాలు అవసరం లేదు. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని 2020 నవంబరులో జస్టిస్ ఎం సత్యనారాయణన్, జస్టిస్ ఆర్ హేమలత డివిజన్ బెంచి కొట్టివేసింది. ఎస్ కాశీరామలింగం దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో బిజెపి నేత, న్యాయవాది ఆర్‌సి పాల్ కనకరాజ్ వాదించారు. ఉనికిలో లేని మనుస్మృతిని నిషేధించాలని పార్లమెంటు సభ్యుడు కోరుతూ చేసిన ప్రసంగం అశాంతికి, వివిధ తరగతులను రెచ్చగొట్టటానికి దోహదం చేసినందున సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని కోర్టును కోరారు. ప్రసంగం చేయటమే గాక దాన్ని నిషేధించాలని కూడా డిమాండ్ చేశారన్నారు. మనుస్మృతి రాజ్యాంగ బద్ధమైనదేమీ కాదని, అందువలన దాన్ని ఫలాన విధంగానే చదవాలనే నిబంధనేమీ లేదని, రెండు వేల సంవత్సరాల నాటి గ్రంథానికి భాష్యాలు చెప్పవచ్చని అందువలన ఎంపీపై చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని కోర్టు తీర్పు చెప్పింది. దానిలో చెప్పిన నైతిక నియమావళి రాజ్యాంగబద్ధం కాదని, వాటిని అమలు జరపలేమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. వాద ప్రతివాదనల సందర్భంగా తమ పిటీషన్‌ను ఉపసంహ రించుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అంశాలతో మరొక పిటీషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని న్యాయవాది పాల్ కనకరాజ్ కోర్టును కోరారు. చివరికి పిల్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ అంశం మీదే జిల్లా కోర్టులో ఒక ప్రైవేట్ కేసును దాఖలు చేశారు. దాన్ని ఈ నెలలో హైకోర్టు కొట్టివేసింది. మద్రాస్ హైకోర్టు తీర్పు మరో ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. కర్ణాటకలో మైసూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్, ప్రముఖ రచయిత, హేతువాది కెఎస్. భగవాన్. రామాయణం ఉత్తరకాండలో ఉన్న వాటిని గురించి చెప్పినందుకు హిందూత్వవాదులు అంతుచూస్తామని బెదిరించారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన ఈ అంశాలను చెబుతున్నారు. ఉత్తరకాండలో ఉన్నదాని ప్రకారం రాముడు పదకొండువేల సంవత్సరాలు పాలించలేదని, పదకొండు ఏళ్లు మాత్రమే రాజుగా ఉన్నట్లు, అడవుల్లో తాను మద్యం తాగుతూ సీతాదేవిని కూడా తాగమని కోరినట్లు, కొందరు రామరాజ్యం తెస్తామని చెబుతున్నారని, రాముడు ఆదర్శప్రాయుడేమీ కాదని భగవాన్ చెప్పిన అంశాలు తమ మనోభావాలను గాయపరచినట్లు కొందరు ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సీతాదేవిని అడవుల పాల్జేసి పట్టించుకోని, శూద్రుడైన శంబుకుణ్ని వధించిన రాముడిని ఎలా సమర్ధిస్తారని భగవాన్ ప్రశ్నించారు. "ప్రొఫెసర్ కల్‌బుర్గి, గోవింద్ పన్సారే, నరేంద్ర దబోల్కర్‌లను హత్య చేసినవారు ఇప్పుడు నన్ను కూడా చంపుతామని బెదిరిస్తున్నారు. వారికి నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. మీరు మా మీద దాడి చేయవచ్చు, ముక్కలుగా నరకవచ్చు కానీ మా రచనలు సజీవంగానే ఉంటాయి. వారు నన్ను చంపవచ్చు తప్ప. నా వైఖరిని మార్చలేరు" అని భగవాన్ స్పష్టం చేశారు. ఈ వివాదం తరువాత కొంత మంది అసలు ఉత్తరకాండను వాల్మీకి రాయలేదని, తరువాత కొందరు దాన్ని చేర్చారని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రామాయణాలు అనేకం ఉన్నాయి. దేన్ని సాధికారికంగా తీసుకోవాలో చెప్పినవారెవరూ లేదు. ఎవరికీ అలాంటి సాధికారత లేదు. ఎవరైనా పుచ్చుకుంటే దానితో అంగీకరించాలని కూడా లేదు. మనుస్మృతిలో రాసినవి, వాటి ఆచరణ చూసి తన మనోభావాలు తీవ్రంగా గాయపడిన కారణంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ వంద సంవత్సరాల క్రితమే దాన్ని తగులబెట్టి నిరసన వెల్లడించారు. సదరు మనువాదాన్ని మరింతగా ముందుకు తీసుకుపోవాలని, అది లేకుండా రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక సంపాదకీయాలు రాసింది. రాజ్యాంగ నిర్మాతలు పక్కన పెట్టిన మనుస్మృతిని తమ న్యాయశాస్త్ర విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. కోర్టులలో అమలు చేసే శిక్షాస్మృతులను పాఠాలుగా చెప్పాలి, శిక్షణ ఇవ్వాలి తప్ప ఇలాంటి చర్యలతో అధికారికంగా మనువాదులను తయారు చేసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇలాంటి బలవంతాలు చేసే శక్తులు ఒక వైపు రెచ్చిపోతుంటే మరోవైపు దాన్ని వ్యతిరేకించేవారు కూడా ఎప్పటికప్పుడు తయారవుతారు. నూతన ఆర్థిక విధానాల పేరుతో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశంలో ఆర్థిక అసమానతలను మరింతగా పెంచి, కార్పొరేట్ జలగలకు జనాలను అప్పచెప్పాయి. వాటిని మరింత వేగంగా అమలు జరుపుతున్న బిజెపి నూతన విద్యావిధానం పేరుతో తన కాషాయ ఎజెండాను దేశం మీద రుద్దేందుకు పూనుకుంది. దానిలో భాగమే సిలబస్‌లో మనువాదాన్ని చేర్చటం.

## మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ అసైన్డ్ భూములకు సంబంధించి రైతులతో..జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

భూ సేకరణలో ఏవైనా అభ్యంతరాలు పోలేపల్లి,దుద్యాల గ్రామ రైతులతో కూలంకుశంగా మాట్లాడడం జరిగింది.

ఒక ఎకరానికి 20 లక్షలు,150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం పోలేపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు.ఫారమ్–సి నోటిఫికేషన్ 29 నవంబర్, 2024న 60




రోజుల పాటు అంటే 27-01-2025 వరకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. ఈ రోజు మొత్తం 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మొత్తం 73.39 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐసి జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్ పాల్గొన్నారు.




# జమిలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు

### ఆనాడు లేని అభ్యంతరం ఇప్పుడే ఎందుకో

### జెపిసి అన్ని విషయాలను చర్చిస్తుందన్న కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం కాదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ శనివారం స్పష్టం చేశారు. జమిలి ఎన్నికల వల్ల పాలన మెరుగు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. 'ఓ జాతీయ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మేఘ్వాల్ మాట్లాడుతూ, మొదటి కొన్ని లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను 1952 నుంచి కలిపే నిర్వహించారని చెప్పారు. అవి ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం కాకపోయి ఉంటే 'ఇప్పుడు ఎందుకు చేటు' అని ఆయన ప్రశ్నించారు. సభా కమిటి ముసాయిదా చట్టాలను పరిశీలించాలనే ఆసక్తితో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నందున జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంట్ సంయుక్త కమిటీ (జెపిసి)కి నివేదించినట్లు మేఘ్వాల్ తెలియజేశారు. సంయుక్త కమిటీ తొలి సమావేశంలో శాసన విభాగం కార్యదర్శి రాజీవ్ మణి జమిలి ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలను, ఆ ఎన్నికల చరిత్రను సభ్యులకు వివరించారని మంత్రి తెలిపారు. 'ఇప్పుడు వారు (ఒక దేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తున్నవారు) చేస్తున్న అతిపెద్ద ఆరోపణ ఏమిటంటే అవి ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం అన్నది. 1952 ఎన్నికలను నిర్వహించినప్పుడు అన్ని శాసనసభలకు ఎన్నికలను ఒకేమారు నిర్వహించారని నేను చెప్పదలిచాను. 1957 ఎన్నికలను, 1962 ఎన్నికలను ఒకే మారు నిర్వహించారు. 1967 ఎన్నికలను ఒకే మారు నిర్వహించారు/ అవి ఏవిధంగా (ఫెడరల్ వ్యవస్థకు) చేటు?' అని ఆయన అన్నారు. జమిలి ఎన్నికలు సుపరిపాలనకు, సత్వర అభివృద్ధికి దారి తీస్తాయని మేఘ్వాల్ చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ఎప్పటికప్పుడు




తలెత్తుతుండే ఇబ్బందులు పరిహారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. జమిలి ఎన్నికల వ్యవస్థ ఏమిటో జెపిసిలోని ప్రతిపక్ష సభ్యులకు వివరించినట్లు, వారు అర్థం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 'లోక్‌సభ 'నియుక్త తేదీ' ఏమిటి అనేది కూడా వారితో చెప్పడమైంది, వారు ప్రతిదీ అర్థం చేసుకున్నారు' అని మంత్రి తెలియజేశారు. 'ఎవరో దానిని వ్యతిరేకిస్తుంటే వారు రాజకీయ కారణాలతోనే అలా చేస్తున్నారు' అని మేఘ్వాల్ ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఉభయ సభల సంయుక్త కమిటీ ముసాయిదా చట్టాలను పరిశీలిస్తున్నదని, సంప్రదింపులు సాగిస్తున్నదని చెప్పారు. 'ఒక గ్రామంలో ఏదో ఒక ఆస్తి ఉన్నప్పుడు, ఒక రోజు మీరు వచ్చి అది వక్ఫ్ ఆస్తి అని, అది వక్ఫ్ ఆస్తి అవుతుందని అంటే ఎలా' అని మేఘ్వాల్ అన్నారు. ఆక్రమణ విషయంలో ఒక విధానం ఉండాలని ఆయన సూచించారు. కమిటీ నివేదిక సమర్పించిన తరువాత అది పరిశీలనకు, ఆమోదముద్రకు పార్లమెంట్ ముందుకు వస్తుందని ఆయన చెప్పారు. ప్రార్థన మందిరాల చట్టం అంశంపై ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ, ఆ వ్యవహారం సుప్రీం కోర్టులో ఉన్నప్పుడు దానిపై వ్యాఖ్యానించడం చేయరాదు అని అన్నారు.

# తిరుమలలో వరుస దుర్ఘటనలపై కేంద్రం దృష్టి

### క్షేత్రస్థాయి పరిశీలనకు

### హోంశాఖ సెక్రటరీ రాక

**తిరుమల అక్షిత ప్రతినిధి :**

కొన్ని రోజులుగా తిరుమలలో జరుగుతున్న వరస ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈనెల 8న తిరుపతి తొక్కిసలాట,13న లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాద ఘటనలపై టీటీడీ నుంచి కేంద్ర హోంశాఖ నివేదిక కోరింది. క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ని పంపుతున్నట్లు తెలిపింది. మరో రెండ్రోజుల్లో తిరుమలకు సంజీవ్ కుమార్ జిందాల్ రానున్నారు. అక్కడ పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. టీటీడీ చరిత్రలో ఇలాంటి ఘటనలపై మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీంతో ఏం జరుగుతుందోనని టీటీడీ అధికారుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. కాగా, ఈనెల 8న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. లక్షల్లో భక్తులు రావడంతో టోకెన్లు ముందుగానే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అయితే క్యూలైన్లలో ఒకేసారి భక్తులను వదిలిపెట్టడంతో పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. దీంతో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# మంచు ఫ్యామిలీలో తగ్గని మంటలు

## మంచు మనోజ్‌పై మోహన్‌బాబు ఫిర్యాదు

## కలెక్టర్‌ను కలిసిన మనోజ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంచు ఫ్యామిలీలో మంటలు తగ్గేలా కనిపించడం లేదు. రోజుకో అంశంపై మంచు కుటుంబంలో గొడవలు బయటపడుతూనే ఉన్నాయి. ఇటీవల తిరుపతిలో మోహన్ బాబు కాలేజ్ వద్ద వివాదం గురించి మరువక ముందే మంచు ఫ్యామిలీలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఆస్తులకు సంబంధించి మోహన్‌బాబు మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. తన ఆస్తుల్లో ఉన్న అందర్నీ వెకేట్ చేయించాలంటూ జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్ బాబు ఫిర్యాదు చేశారు. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు. గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్న విషయం తెలిసిందే. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లిలో ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో తన అన్న మంచు విష్ణును ఉద్దేశిస్తూ మంచు మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇన్ని రోజులు జరుగుతున్న వివాదలకు తెర వేసే విధంగా మనోజ్ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. 'రండి ఇద్దరం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను ఏ ప్లేస్ కైనా వస్తాను. ఎవర్నో అడ్డం పెట్టుకొని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకొని మాట్లాడవలసిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యని ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. అయితే మనోజ్ ట్వీట్ చేసిన కొన్ని గంటల్లోనే మోహన్ బాబు ఈ విధంగా ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు మంచు కుటుంబంలో గొడవలు ఎప్పుడు సర్దుమణుగుతాయని అంతా అనుకుంటున్న పరిస్థితి.గత కొన్ని రోజులుగా మంచు ఫ్యామిలీలో గొడవలు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. ముఖ్యంగా మంచు మోహన్‌బాబు, విష్ణు. మనోజ్‌ల మధ్య ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. భూతగాదాల విషయంలో అదనపు కలెక్టర్‌ను మనోజ్ కలిశారు. కాగా.. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు.

గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్నారు. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ ఫ్యామిలీ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లి ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు మేరకు మంచు మనోజ్.. ఈరోజు అడిషనల్ కలెక్టర్ ముందు విచారణకు హాజరయ్యారు. కొంత సమాచారాన్ని కూడా మంచు మనోజ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మంచు మనోజ్ మాట్లాడే అవకాశం ఉంది. అయితే జల్‌పల్లి ఘటనతో పాటు ఇటీవల తిరుపతిలో జరిగిన వివాదాలపై మంచు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మోహన్‌బాబు, విష్ణు ఒకటిగా ఉండిగా ఫిర్యాదు చేయగా.. మనోజ్ సింగిలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదులపై పోలీసులు కూడా విచారణ చేశారు. ఇప్పుడు తాజాగా కలెక్టర్ ఇచ్చిన నోటీసులపై మంచు మనోజ్ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం మనోజ్ విషయంలో కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు.. జల్‌పల్లిలో ఇంటి ఖాళీ చేయిస్తారా లేక మరేదైనా నిర్ణయం తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అలాగే విచారణ తర్వాత మనోజ్ స్పందన ఏంటి అనేది కూడా ఉత్కంఠగా మారింది.




## కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

### డేటా పేరుతో కోతలు విధించడం సరికాదు

### కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి

### బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు.

# దిగుమతికి సుంకం పోటు?..

## డాలర్ల డిమాండ్‌ను అరికట్టే దిశగా కేంద్రం అడుగులు!

## రూపాయి క్షీణతను అడ్డుకొనేందుకు కేంద్రం యోచన

## రాబోయే బడ్జెట్‌లో భారీగానే సుంకాల భారం ఉండొచ్చన్న అంచనాలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రోజురోజుకీ పడిపోతున్న రూపాయి విలువను అడ్డుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం సుంకం ఆయుధాన్ని చేపట్టవచ్చన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయికి పతనమైన విషయం తెలిసిందే. ఈ నెల 13న ఏకంగా 86.70 స్థాయికి దిగజారింది. ఈ ఒక్కరోజే 66 పైసలు క్షీణించింది. దీంతో రాబోయే బడ్జెట్‌లో దేశంలోకి వచ్చే దిగుమతులపై పెద్ద ఎత్తున సుంకాల భారాన్ని మోపవచ్చన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు.వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పద్దును ప్రకటించనున్నారు.

ఈ సందర్భంగానే డాలర్ల డిమాండ్‌ను అరికట్టడానికి దిగుమతులపై భారీగా సుంకాలను తీసుకురావచ్చని ప్రముఖ ఆర్థికవేత్త డీకే శ్రీవాత్సవ అంటున్నారు. 16వ ఆర్థిక సంఘం సలహా మండలిలో సభ్యుడు కూడా అయిన శ్రీవాత్సవ పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. దిగుమతులపై అధిక సుంకాలను వేయడం వల్ల దిగుమతిదారుల నుంచి డాలర్ల డిమాండ్‌కు కళ్లెం వేయవచ్చని, రూపాయి విలువ పతనాన్నీ నివారించవచ్చని మోదీ సర్కారు యోచిస్తున్నట్టు చెప్పారు.

### రూపాయి బలోపేతమే లక్ష్యం

గతకొద్ది రోజులుగా అంతకంతకూ క్షీణిస్తున్న రూపీ ఎక్సేంజ్ రేటు.. దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగానే పరిణమిస్తున్నది. రూపాయి విలువ పతనం.. ఇటు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలపై, అటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విధానాలపైనా ప్రభావం చూపుతుందని శ్రీవాత్సవ చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు రూపాయి బలోపేతమే లక్ష్యంగా సర్కారు, సెంట్రల్ బ్యాంకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతున్నట్టు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగానే వచ్చే బడ్జెట్‌లో ఆయా దిగుమతులపై సుంకాలను పెంచే వీలుందన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మున్ముందు ఇంకా పుంజుకుంటుందన్న అంచనాలున్నాయన్న ఆయన.. సమీప భవిష్యత్తులో రూపాయి మరింత బలహీనపడకుండా జాగ్రత్తపడాల్సి ఉందన్నారు.

### ట్యాక్స్‌పేయర్స్‌కు ఊరటనివ్వాలి..

కొనుగోలుదారుల వినిమయ శక్తిని పెంపొందించడానికి బడ్జెట్‌లో దిగువశ్రేణి ఐటీ శ్లాబులను సవరించాలని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా చెప్తున్నది. ద్రవ్యోల్బణం అందరి ఆదాయాన్నీ మింగేస్తున్నదని, కాబట్టి పన్ను ఊరట ఇప్పుడు తప్పనిసరిగా అభిప్రాయపడింది. అప్పుడే మార్కెట్‌లోనూ కొత్త ఉత్సాహం వస్తుందన్నది. ఇదిలావుంటే సరసమైన ధరల్లో లభించే హౌజింగ్ ప్రాజెక్టులపై ఆదాయ పన్నును 15 శాతం శ్రేణిలోనే ఉంచాలని క్రెడాయ్ కేంద్రానికి సూచించింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

## 'నామినీలు తప్పనిసరి'

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

బ్యాంక్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు, లాకర్లు ఇక నుంచి కచ్చితంగా నామినీలు తప్పనిసరి చేయాలని బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ తాజాగా ఆదేశించింది. దేశవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో బ్యాంక్ ఖాతాలకు నామినీలు లేరని, వెంటనే పాత, కొత్త ఖాతాలకు కచ్చితంగా నామినీ ఉండాల్సిందేనని శుక్రవారం ఆదేశించింది. డిపాజిటర్ మరణించిన వారి కుటుంబీలకు ఆయా డిపాజిట్లను సమర్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో చాలా డిపాజిట్ ఖాతాలకు నామినీలు లేరని సెంట్రల్ బ్యాంక్ గుర్తించింది. మరోవైపు, బ్యాంక్ ఖాతాకు సంబంధించి లావాదేవీలకోసం '1600ఎక్స్‌ఎక్స్' ఫోన్ నంబర్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సెంట్రల్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక మోసాలను నియంత్రించడానికి ఈ సరికొత్త నంబర్‌ను ప్రవేశపెట్టింది ఆర్బీఐ. అలాగే ప్రమోషనల్ కోసం బ్యాంకులు, ఇతర రెగ్యులేటెడ్ సంస్థలు 140ఎక్స్‌ఎక్స్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.



## వేణు గోపాల స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**చేర్యాల జనవరి 18 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల్ స్వామి దేవాలయాన్ని శనివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజేశ్వర్ రెడ్డి ఆలయ ఆవరణలో భక్తుల ప్రదక్షణల పాదయాత్ర, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఏ స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణ, మండల అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, ఏ మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మాజీ వైస్ ఎంపీపీ టీ నవీన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, రాష్ట్ర నాయకులు గదరాజు చందు, పట్టణ, మండల నాయకులు ఏ శ్రీధర్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, ఎస్ అంజయ్య, తాడెం రజిత, పచిమడ్ల మానస, పి ఎల్లారెడ్డి, పి సిద్ధిరాములు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**చేర్యాల జనవరి 18 అక్షిత ప్రతినిధి:**



స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధికార ప్రతినిధి ఒగ్గు రాజు శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కి గణ నివాళి అర్పించిన అనంతరం చేర్యాల పట్టణ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఒగ్గు రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి ఆయన చేసినటువంటి పథకాలు ఎన్నో ప్రజా ప్రయోజనాలు ప్రతి మానవుడికి తినడానికి తిండి ఉండడానికి ఇల్లు ప్రవేశపెట్టిన అటువంటి నాయకుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. బడుగు బలహీన మైనార్టీ ఎస్సీ ఎస్టీ బీసీల ను రాజకీయ ఓనమాలు నేర్పించి రాజకీయ చైతన్యం చేసినటువంటి భారత దేశంలోనే నెంబర్ వన్ గా ఎదిగిన గొప్ప నాయకుడు రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాము శివలింగం, ఎండి ఇక్బాల్, గుడాల రాజ్, మధు, కర్క చంద్రారెడ్డి, బండ కింది శ్రీనివాస్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని బాలు నాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు మంగ్యా కుమారుడు భానోత్ రవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అతని భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జుమ్మిలాల్, యూత్ అధ్యక్షులు బిక్షపతి, బానోత్ లక్ష్మణ్ బానోతు యాకుబ్, బానోత్ భరత్, భూక్య లింగ్యా, భూక్య రమేష్ భూక్య సందీప్ భూక్య వీర, కిషన్ జగన్ భారత్ వెంకన్న భానోత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల సారథి సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు.



# ఉచిత మెగా హెల్త్ క్యాంప్

### సింధు హాస్పిటల్ మరియు బిగ్ టీవీ యాజమాన్యం వారి సహకారంతో

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం టౌన్ హాల్ లో జరిగిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ లో హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతీ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ బిగ్ టీవీ యాజమాన్యం మరియు సింధు హాస్పిటల్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా క్యాంప్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని,ఇటువంటి క్యాంప్ ఏర్పాటు చేసిన బిగ్ టీవీ యాజమాన్యానికి,మరియు వారికి సహకారం అందించిన హుజూర్ నగర్ సింధు హాస్పిటల్ యాజమాన్యం వారి స్టాఫ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఇదే విధంగా రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరగనున్న మేళ్లచేర్వు జాతరలో కూడా ప్రజలకు అందుబాటులో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సింధు హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిగ్ టివి జిల్లా స్టాపర్ పుల్లారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బిగ్ టివి రిపోర్టర్ వెంకటరెడ్డి,సింధు హాస్పిటల్ డాక్టర్స్ కార్తీక్ గోపతి ,సింధు మన్నే,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గనుల విస్తరణకు ఓకే...





### ఉపాధి, అభివృద్ధి విస్మరిస్తే పోరాటమే

### అదానీ(పెన్నా) సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు

### స్థానికులకు ఉద్యోగాలివ్వాల్సిందే ఎమ్మెల్యే బిఎల్ఆర్

### భారీ పోలీస్ బందోబస్తు నడుమ ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గనుల విస్తరణకు తామంతా మద్దతిస్తామని గతంలో లాగా పరిసర గ్రామాల అభివృద్ధి, ఉపాధి కల్పనలో మాట తప్పితే మాత్రం తామంతా ఉద్యమించేందుకు సిద్ధమంటూ (పెన్నా) అదానీ సిమెంట్ పరిశ్రమ వద్ద శనివారం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.దామరచర్ల మండలం గణేష్ పహాడ్ వద్ద 2001లో చాణిక్య సిమెంట్ పేరిట ఏర్పాటైన పరిశ్రమను పెన్నా గ్రూప్ కొనుగోలు చేసి పెన్నా సిమెంట్స్ గా మార్పు చేసింది. ఇటీవల ఈ కర్మగారాన్ని ఆదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. నల్లగొండ సూర్యపేట జిల్లాలలో విస్తరించి ప్రస్తుతం ఉన్న గనులకు అదనంగా మరో 304 హెక్టార్ల లో సున్నపురాయి వెలికి తీసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో రెండు జిల్లాల అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, పి.రాంబాబు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గణేష్ పహాడ్, శూన్యపహాడ్, మహంకాళిగూడెం, జాన్ పహాడ్, కల్మేటతండా తదితర గ్రామాల నాయకులు ప్రజలు, పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానికుల తరపున ముందుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యానికి స్థానిక సమస్యలను ఎకరవు పెట్టారు. అభివృద్ధికి ఉపాధి కల్పనకు కచ్చితంగా సహకరించాల్సిందని అంటూ డిమాండ్ చేశారు. అదానీ సిమెంట్ ఫ్యాక్టరీని టేక్ ఓవర్ చేయటం, గనుల విస్తరణ చేపట్టడం ఆమోదయోగ్యమైనప్పటికీ, మొట్టమొదట కర్మాగారం ఏర్పాటు చేసిన సందర్భంలో ఇచ్చిన హామీలే ఇంతవరకు నెరవేర్చలేదని, స్థానికులకు అరకొర ఉద్యోగాలతో సరిపెట్టారని, సరైన వేతనం, సదుపాయాలు కల్పించడంలో గత యాజమాన్యాలు విఫలమయ్యాయన్నారు. ప్రస్తుతం ఉన్న స్థానిక ఉద్యోగులను కూడా ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తారని సమాచారం ఉందని అలా చేస్తే ఊరుకోబోమని, నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రతిసారి కల్లబొల్లి మాటలు చెప్పే యాజమాన్యం, ఆ పైన వాటిని నెరవేర్చకపోగా, కర్మాగార పరిసరాలలోకి ఎవరిని అనుమతించే పరిస్థితి ఉండదని ఆరోపించారు. సిఎస్ఆర్ నిధులు పరిసర గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయకుండా గత ప్రభుత్వం మాటలు విని ఇతర ప్రాంతాలలో నిధులు ఖర్చు చేశారని ఆరోపించారు. గత యాజమాన్యాల్లా కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధిలో, స్థానికుల ఉపాధి కల్పనలో అదానీ యజమాన్యమైన చొరవ చూపాలని ఘంటాపథంగా తెలిపారు. గతంలో లాగే మాట తప్పితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థలలో ఒకరిద్దరు మినహా విస్తరణకు అనుకూలంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం దాదాపు 330 లిఖిత పూర్వక ఫిర్యాధులు అందజేశారు. ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బులక్ష్మణన్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయి లో సహకరిస్తామని హామీ ఇచ్చారు. లగచర్ల సంఘటన దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ రెండు సార్లు వాయిదా పడ్డ ప్రజాభిప్రాయ సేకరణ మరోసారి అలా జరగకుండా రెండు జిల్లాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తారన్న అనుమానం ఉన్న వారిని ముందస్తు అరెస్టులు చేశారు. పరిసర గ్రామాలలో భారీగా పోలీసులు మోహరించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఈ ఈ విజయలక్ష్మి, పలు గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ





## ఎన్టీఆర్ వర్ధంతి.... కమ్మ సంఘం ఆసరా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సి ఎం, తెలుగు ప్రజల అభిమాన నటుడు ఎన్.టీ. రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు, పూలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం మిర్యాలగూడ మున్సిపల్ కాంప్లెక్స్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పచ్చ వెంకయ్య పోలమ్మ జ్ఞాపకార్థం నిర్వహించారు. సంఘం నాయకులు నల్లమోతు సాంబశివరావు, ఆర్టీసీ రామావతారం, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ కర్నాటి రమేష్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, మువ్వా అరుణ్ కుమార్, పచ్చ శ్రీనివాస్, పాతూరి ప్రసాద్ రావు, వెంకటరమణ చౌదరి, పోట్ల వెంకటేశ్వర్లు, కూనల గోపాలకృష్ణ, అనపర్తి గంగాధర్ చిన్నం రమేష్ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# వీరమల్లు మాట వినాలి..

17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ చారిత్రక యోధుడి పాత్రలో నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. పవన్‌కల్యాణ్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూ స్తున్న ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. శుక్రవారం 'మాట వినాలి..' అనే గీతాన్ని విడుదల చేశారు. ఈ పాటను పవన్‌కల్యాణ్ స్వయంగా ఆలపించారు. కీరవాణి స్వరాల్ని అందించిన ఈ గీతాన్ని పెంచల్‌దాస్ రచించారు. 'వినాలి..వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో మొదలైన ఈ పాట జానపద శైలిలో సాగుతూ ఆకట్టుకుంది.





# నా రికార్డులన్నీ అన్‌స్టాపబుల్!

'నా కెరీర్‌లో ఎన్నో సినిమాలు చేశాను. గత కొన్నేళ్లుగా వరుసగా నాలుగు విజయాలను సాధించడం ఆనందంగా ఉంది. ప్రతీ సినిమాను ఓ ఛాలెంజ్‌గా భావించి చేశాను. నీటి సమస్యను చర్చిస్తూ గొప్ప సామాజిక సందేశంతో ఈ సినిమాను తెరకెక్కించారు. ప్రజల్లో ఆలోచనలను రేకెత్తించే ఇలాంటి సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది' అన్నారు అగ్ర నటుడు బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన 'డాకు మహారాజ్' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. శుక్రవారం విజయోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ' దర్శకుడు బాబీ ఈ సినిమా ద్వారా నా నట విశ్వరూపాన్ని రాబట్టుకున్నాడు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు. రైటర్స్, టెక్నీషియన్స్ అందరూ శ్రమించి ఈ కథను అద్భుతంగా తీర్చిదిద్దారు.

# మేము ఊహించని అద్భుతం

'నా కెరీర్‌లోనే అత్యంత ఆనందకరమైన క్షణాలివి. కష్టపడి పనిచేస్తే తప్పకుండా ఫలితం ఉంటుందనే నా నమ్మకాన్ని ఈ విజయం రుజువు చేసింది' అన్నారు అగ్ర నటుడు వెంకటేష్. ఆయన కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల మందుకొొచ్చి విజయపథంలో పయనిస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు.





# బీచ్‌లో సేదతీరుతున్న క్రిస్టల్ డిసౌజా

# సోనూ లైలాగా మారితే..



విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'లైలా' టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సాహు గారపాటి నిర్మాత. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ బ్యూటీపార్లర్ నడిపించే మోడల్ సోనూగా, లైలా అనే అమ్మాయిగా రెండు పాత్రల్లో కనిపించనున్నారు. బ్యూటీపార్లర్‌లో మహిళలను ఆకర్షించే సోనూ పాత్రతో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మోడల్ సోనుతో మహిళలు చనువుగా ఉండటంతో మగాళ్లందరూ ఆయనపై అసూయ పెంచుకుంటారు.

# ఎన్టీఆర్ నామస్మరణే మహాద్భాగ్యం

'ఎన్టీఆర్ యుగపురుషుడు. కారణజన్ముడు. అలాంటి వారు ఓ మహత్తర కార్యం కోసం దివి నుంచి భువికి వస్తారు. జీవితాన్ని సాఫల్యం చేసుకొని, కోట్ల మందికి ఆదర్శప్రాయులై మరలా దివికేగుతారు. నేడు ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన చూపించిన మార్గం సదా అనుసరణీయం. తెలుగు భాష, జాతి ఉన్నంతకాలం ఆయన చిరస్మరణీయుడిగా నిలిచిపోతారు' అన్నారు .ప్రముఖ దర్శకుడు వై.వి.యస్. చౌదరి. నేడు విశ్వవిఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి. ఈ సందర్భంగా వై.వి.యస్.చౌదరి మాట్లాడుతూ 'ఎన్టీఆర్ కేవలం నటుడిగానే కాదు, దర్శకుడిగా, రాజకీయ వేత్తగా కోట్ల మందిలో స్ఫూర్తినింపారు. తెలుగు నేలపై రాజకీయ చైతన్యాన్ని తీసుకొొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగుల్ని నింపారు.





# తెలుగు సినిమాను చంపేయకండి : థమన్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం డాకు మహరాజ్. బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మించాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాల తర్వాత హ్యాట్రిక్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు బాలయ్య. ఈ క్రమంలోనే చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్‌ను నిర్వహించింది.

# ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

### తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్‌- మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.

# రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు

### మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

# ఆప్‌తో పొత్తు అవసరం లేదు

### నా వ్యక్తిగత అభిప్రాయం ఇదే: మాకెన్

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

ఆమ్ ఆద్మీ పార్టీతో ఎలాంటి పొత్తు అవసరం లేదనేది తన వ్యక్తిగత అభిప్రాయమని కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత అవసరమైతే ఆప్‌కు కాంగ్రెస్ మద్దతిస్తుందా? అనే ప్రశ్నకు ఆయన స్పందించారు. 2013 ఎన్నికల్లో ఆప్‌కు మద్దతివ్వకూడదని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో అసలు కూటమే ఉండకూడదని నేను చెప్పాను. అది నా వ్యక్తిగత అభిప్రాయం. కానీ, పార్టీ అధిష్ఠానం పొత్తుకు మొగ్గు చూపింది' అని అజయ్ మాకెన్ తెలిపారు. ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజ్రీవాల్‌ను 'జాతి వ్యతిరేకి' అని తాను గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. భాజపా సాయంతోనే ఢిల్లీలో ఆప్ బలోపేతమవుతోందని విమర్శించారు. '2013లో ఆప్‌కి కాంగ్రెస్ మద్దతివ్వడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ అదే పునరావృతమైంది. ఢిల్లీ ప్రజలు ఇబ్బంది పడితే.. భాజపాకి మేలు జరుగుతోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం' అని మాకెన్ తెలిపారు. కాంగ్రెస్‌ను బలహీనపరిస్తే..భాజపాను ఎదుర్కోవడం ఏ పార్టీకైనా అసాధ్యమన్నారు. భాజపాకి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో ఆప్ విఫలమైందన్నారు. హరియాణా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఆప్, కాంగ్రెస్ తొలుత నిర్ణయించాయని, అయితే, కేజ్రీవాల్ జైలు నుంచి విడుదలైన తర్వాత మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లోనూ ఆప్ బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారని మాకెన్ గుర్తు చేశారు. హరియాణా ఎన్నికల విషయంలోనూ అదే జరిగిందని, కూటమి ఏర్పాటు కోసం చివరిదాకా చర్చలు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో ఎప్పుడు ఆప్ విజయం సాధించినా.. ప్రతిపక్ష స్థానంలో భాజపాయే ఉంటోందని మాకెన్ అన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో మొత్తం 7 లోక్‌సభ స్థానాల్లో భాజపా విజయం సాధించి.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. దీని వెనుక ఆప్ హస్తం లేదా?అని ప్రశ్నించారు.

# పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

### గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:పంచాయతీ కార్మికుల వేతనాలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు హరీష్ రావుకి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. 2023 మార్చి 13న కలెక్టరేట్ల ముందు వంటా వార్పు చేపట్టి నిరసన తెలిపిన వార్త కథనాలను మరిచారా? అని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఆయన ఆర్దిక మంత్రిగా ఉన్నప్పుడే నెలల తరబడి జీతాలు రాక పంచాయతీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఇవ్వకుండా అవస్థలకు గురి చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చుడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల వంటి వేల మంది చిరు ఉద్యోగులను కనీసం మీ ప్రభుత్వం గుర్తించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను మేము సరిదిద్దుతున్నాం, మీ హయాంలో అన్యాయానికి గురైన వర్గాలను ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేస్తున్నామని గట్టిగా బదులిచ్చారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇకపై 92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు తరహాలోనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆమె హితవు పలికారు.



# ఉగాది నుంచి గద్దర్ అవార్డులు





### సినిరంగంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

### గద్దర్ సినిమా అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది... అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనలపై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు.ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# డప్పుతో దరువేద్దాం హక్కులను సాధిద్దాం

### ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు.



హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు.శనివారం మఠంపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలోనే వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణన్న నాయకత్వంలో దండోరా సమాన హక్కుల కొరకు పయనమై మానవ హక్కుల దండోరా వేసింది. సమాజానికి మేల్కొలు పైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించింది. వర్గీకరణ సాధన త్వరిత గతిన అమలుజేయాలనే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహిస్తున్న లక్ష డప్పులు-వేల గొంతులై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.ఆయన వెంట ఎంజెఎఫ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, మండల నాయకులు పల్లె సుధాకర్, చిలక సైదులు, దేవపంగు మంగయ్య తదితరులు ఉన్నారు.

# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే



### పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్ లో రాహుల్

పాట్నా, అక్షిత ప్రతినిధి :

:దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన' సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷-ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ఉమ్మడి జిల్లా క్రికెట్ విజేత కొత్తపేట



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 19 జనవరి 2025 పేజీలు : 8


# సమయ పాలన పాటించి వైద్య సేవలందించాలి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వైద్యులు సమయ పాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఎ భవనంలో డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, ఎంఎల్హెచ్పిలు, సూపర్వైజర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన ఎంసిహెచ్, ఇమ్యూనిజెషన్, ఎన్సిడి, సిడిఆర్, క్షయ ప్రోగ్రాంలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మిర్యాలగూడ ఉప వైద్యాధికారి డా.గీతావాణి, దేవరకొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, డాక్టర్ వేణుగోపాల్ , డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ పద్మసిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు నివాళులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో మాజీ సిఎం కీశే నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆర్టీసీ బస్టాండు ముందున్న ఎన్టీఆర్ విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహనీయులు అని ఆయన అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, నాయకులు పాతూరి ప్రసాద్, వి.చలపతి రావు, కట్టేబోయిన రామలింగయ్య, కాశయ్య, చౌగాని వెంకన్న, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.






## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి

వార్త 8లో



## కోతుల బెడద నుంచి ప్రజలను రక్షిద్దాం...!

వార్త 8లో



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

వార్త 8లో

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని జెతురాం తండా గ్రామపంచాయతీ విద్యానగర్ తండాకు చెందిన జాటోత్ వెంకన్న అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్లో చికిత్స తీసుకుంటుండగా అతని వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధుల ద్వారా శనివారం ఎంజీఎం లో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధి ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు జాటోత్ అనిల్, నేతవత్ శ్రీధర్, జాటోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.









# సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్, బస్టాండులను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ములుగు అక్షిత బ్యూరో,**

మంగపేట మండల కేంద్రంలో గల సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ ను ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర శనివారం సందర్శించి 'వృత్తి ' స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న మంగపేట బస్టాండ్ ను సందర్శించి బస్టాండ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తాసిల్దార్ తోట రవీందర్,ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ చేరాలు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడికి నివాళులు అర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పసునూరి సమ్మయ్య మామ వంగ రాజయ్య శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గబట లక్ష్మీ యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు లేతా కుల సుధాకర్ రెడ్డి, బైరి యాకన్న, కోల నాగరాజు, చె న్నంగి, బాద సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**చేర్యాల జనవరి 18 అక్షత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని అవినీతి రహితంగా చేపట్టాలని నిర్వహకులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదు.. ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి నట్టేట ముంచిందని విమర్శించారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేయలేదు, రెండుసార్లు రైతులకు అందాల్సిన రైతు భరోసా ఇప్పటి వరకూ దిక్కు లేదని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు డబ్బులు రెండు దఫాలుగా జమ చేసేవారని, కాంగ్రెస్ వచ్చాక రైతును ఆగ మాగం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఏ స్వరూప రాణి, వైస్ చైర్మన్ ఎన్ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, ఏ మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్, మాజీ వైస్ వైస్ ఎంపీపీ టి నవీన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గదరాజు చందు, మరియు పట్టణ, మండల నాయకులు ఏ శ్రీధర్ రెడ్డి, శివ గారి అంజయ్య, పి వెంకట్ రెడ్డి, పి ఎల్లారెడ్డి, పి సిద్ధిరాములు, కనకయ్య, కోతి దాసు, బి రాజేందర్, రాము, ఎం కొండయ్య మరియు తాడెం రజిత, పచ్చి మడ్ల మానస, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆర్ఆర్ బీ ఎస్ఎస్ సీ బ్యాంకింగ్ లలో ఉచిత శిక్షణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బీసీ సంక్షేమశాఖ, బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆర్ఆర్ బీ ఎస్ఎస్ సీ బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ పాసైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.ఆసక్తి అర్హత ఉన్నవారు ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 9వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేయాలన్నారు.శిక్షణ తరగతులు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ శిక్షణ నాలుగు నెలలు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు బుక్స్ ఫండ్ ప్రతీనెల స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. తల్లి దండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50లక్షలు పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలలోపు ఉండాలని పేర్కొన్నారు.అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ఆఫ్ రిజర్వేషన్ ఇంటర్మీడియట్ డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14వరకు బీసీ స్టడీ సర్కిల్లో ఉంటుందని డైరెక్టర్ జి. శ్రీలత పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9573859598, 9441931359, నంబర్లో లేదా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం ఎన్టీఆర్ సర్కిల్ టైపాస్ రోడ్డు ఖమ్మం నందు సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ భూముల దోపిడిపై చర్యలు తీసుకోవాలి..





## మండల తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా..

## ప్రభుత్వ భూముల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

## బిజెపి నాయకులు.ఆకుల సతీష్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూమి 20 గుంటల కజ్జాపై చర్యలు తీసుకోకుండా ఎమ్మార్వో వారికి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం మరియు వివిధ సర్వే నెంబర్లు నందు ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న ఎమ్మార్వో బదిలీ చేయాలని %డ% ప్రభుత్వ భూములు కబ్జా చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఇతర కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలి దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా ధర్నా చేయడమే కాకుండా ఓపెన్ లెటర్ కార్యాలయం డోర్ కట్టి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండలం పరిధిలో గత సంవత్సర కాలంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎమ్మార్వో వచ్చిన నాటి నుంచి గత ఎమ్మార్వో లో మాదిరిగానే ప్రభుత్వ భూముల ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకొని కాపాడక పోవడమే కాకుండా గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న టిఆర్ఎస్ నాయకులకు సహకరించడం మరియు ఫిర్యాదులు చేసిన కొన్నిటిపై నామమాత్రపు మరియు చివరికి టిఆర్ఎస్ కార్యాలయంలో 20 గుంటల ప్రభుత్వ భూమి రోడ్డు కోసం ఆక్రమించుకొని నిర్మించుకున్న చర్యలు తీసుకోకుండా తప్పుడు రిపోర్టు ఇవ్వడం, టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చెప్పినట్టు రిపోర్ట్ ఇవ్వడం మరియు కొన్నిటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరించడం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తక్షణమే దుండిగల్ ఎమ్మార్వో ను మార్చాలని శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నా.పలు సర్వేనెంబర్లలో.డి,పోచంపల్లి 120,156, బహదూర్ పల్లి.227.131 మల్లంపేట్170 దుండిగల్ పరిధిలో453,454 684,చర్చి గా గిలాపూర్214 బోరంపేట్166/9, 472, మండల పరిధిలో ప్రభుత్వ భూములు కాపాడాలని.ప్రధానమైన డిమాండ్.ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 20 గుంటల ప్రభుత్వ భూమి తక్షణమే స్వాధీనం చేసుకోవాలి, బాధ్యులైన ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీకి పై కేసు నమోదు చేయాలి%డ%ప్రభుత్వ భూముల ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు నిరోధించాలి దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి%డ%ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో విఫలమైన ప్రస్తుత ఎమ్మార్వో ని తక్షణమే బదిలీ చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, అమలేశ్వరి, చందు, అరుణ్ రావు, పులి బలరాం, సుహాసిని శక్తి, కవితా రెడ్డి,శ్యాం కుమార్ రెడ్డి, రమేష్, సుధాకర్ రెడ్డి, మహేష్, కుమార్ గౌడ్,రాజు, పాండు, ప్రశాంత్ గణేష్,ముఖేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు మహానేత ఎన్‌టీఆర్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నాతాల రాంరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం ఎన్టీఆర్ పార్కులో ఆయన 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించి మాట్లాడారు. బడుగు బలహీనవర్గాలకురాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి, స్రీలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన ఎన్‌టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి పార్టీ బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరావతు వెంకన్న నాయక్, ఆకారపు రమేష్, శెట్టిపల్లి సైదులు, గాజుల వెంకన్న, మామిడి వెంకన్న, ఏర్పుల లింగయ్య, , నకిరేకంటి నాగయ్య, శ్రీను, నర్సింగ్ నాగయ్య, గోవింద చారి, కుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి కార్యక్రమం

## -భారీ అన్నదానాన్ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఖమ్మం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి బైపాస్ రోడలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రత్యేక ఆహ్వానితురాలు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఈ కార్యక్రమానికి విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా రేణుక చౌదరి మాట్లాడుతూ తను ఈ రోజు ఈ స్థితికి రావడానికి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన రాజకీయ బిక్షేనని తనకి ఎన్టీఆర్ తో ఉన్న జ్ఞాపకాలని పంచుకున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా తను ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరవుతున్నానని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కేతినేని హరీష్ చంద్ర గారిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మహా



అన్నదాన కార్యక్రమాన్ని రేణుక చౌదరి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కసభ్యులు కేతినేని హరీష్ కన్నేటి పృద్వి బైరు అప్పారావు నాగండ్ల లక్ష్మణ్ చింతనిప్పు నాగేశ్వరావు బోయిన వెంకన్న మరియు అన్నగారు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# 2025 జనవరి 20 తారీకు సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రతి సోమవారం ప్రజా సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం 2025 జనవరి 20వ తారీకు రద్దు చేయడం జరిగిందని అనితెలిపారు. అధికారులందరూ ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలుకు అధికారులుసర్వేకార్యక్రమాలలో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఖమ్మం ఇందిరానగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

## -వనమా వాసు ఆధ్వర్యంలో భారీ అన్నదనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వనమా వాసు సౌజన్యంతో జిల్లా




కోర్టు దగ్గరలోని ఇందిరా నగర్ మైసమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా లోని అన్ని రాజకీయ పార్టీల నేతలు ఉద్యోగ సంఘాల నేతలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎన్టీఆర్ కు ఘనంగా నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి భారతదేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఒక లెజెండ్ ఎన్టీఆర్ అని వివిధ రాజకీయ పార్టీల నేతలు పేర్కొన్నారు. భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే తెలుగుజాతికి ఒక గుర్తింపు తీసుకువచ్చిన ఎన్టీఆర్ సినిమా రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేశారని, పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బలహీనవర్గాలకు చెందిన అనేకమంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఉన్నత స్థాయిలో నిలిపారని మహిళలకు ఆస్తి హక్కులో వాటా కల్పించారని ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి తెలుగు జాతి ఉన్నంత కాలం వారి హృదయాల్లో పదిలంగా ఉంటారని తెలిపారు. ఇటువంటి లెజెండ్ కు భారతరత్న ప్రకటించాలని ఎన్టీఆర్ అభిమానులందరూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు సండ్ర వెంకట వీరయ్య మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ నగర మేయర్ పునుకొల్లు నీరజ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర



ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథమ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావుబిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ తాళ్లూరి జీవన్ కుమార్ ఖమ్మం నగర కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ చిరుమామిళ్ల లక్ష్మీ సరిపుడి రమాదేవి కొత్తపల్లి నీరజ నాగండ్ల కోటి తెలుగుదేశం కాంగ్రెస్ టిఆర్ఎస్ సిపిఎం కు సంబంధించిన నాయకులు కొండబాల కరుణాకర్ విక్రమ్ తిరుపతి రావు నల్లమల వెంకటేశ్వరరావు తోటకూర శివయ్య మందడుపు సుధాకర్ పులిపాటి ప్రసాద్ మందటి నరేష్ చౌదరి మల్లెంపాటి అప్పారావు నాగార్జున శ్రీను పాలడుగు కృష్ణ ప్రసాద్ జట్ల శ్రీనివాసరావు చిరుమామిళ్ల నాగేశ్వరరావు సరిపూడి సతీష్ పైడిపల్లి సత్యనారాయణ పగడాల నాగరాజ్ యాదవ్ వల్లభనేని రామారావు గారు, వడ్డెం విజయ్ లింగాల రవికుమార్ పారుపల్లి సురేష్ సుర్దేపల్లి వెంకటేశ్వర్లు చుంచు గోపి వైకుంఠం శ్రీనివాసరావు యనమద్ది రాధాకృష్ణ గొల్లపూడి హరికృష్ణ చేతుల నాగేశ్వరరావు కట్టా కృష్ణార్జున వనమా విశ్వేశ్వరరావు పాపినేని రమేష్ గారు, కర్నాటి వీరభద్రం గారు, ఉప్పర్ల వెంకటేశ్వరరావు దుద్దుకూరి సత్యనారాయణ చుండూరి రాజేశ్వరి తాడిశెట్టి స్వాతి మేకల సత్యవతి రంగిశెట్టి మంగమ్మ చావా రామారావు నల్లమల శీను చావా అజయ్ ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన వనమా వాసు కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# అప్పాజీ స్వామి నికలిసినా రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

కర్ణాటక రాష్ట్రంలో సుపరిచితుడైన అప్పాజీ స్వామి వారి ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్, అప్పాజీ స్వామి ప్రత్యేకత మనిషి నీ చూడగానే అయన ఫోన్ నెంబర్ ప్రాబ్లమ్స్ ఇలా అన్ని చెపుతారు అని అక్కడ ఉన్న ప్రజల నమ్మకం అని తెలిపారు. ఈ సందర్బంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ముఖ కవళికలు చూసి జరగబోయేది చెప్పే తన గురించి తెలుసుకొని ఆయన కలవడం జరిగిందని తెలిపారు అప్పాజీ స్వామి ని కలవడం ఎంతో సంతోషముగా ఉంది అని చెప్పుకొచ్చారు.

# వేంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## -చైర్మన్ గా కనమర్లపూడి రమేష్ ప్రమాణ స్వీకారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లిలో మండల కేంద్రం లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నేను నన్ను నిర్వహించారు. నూతన చైర్మన్ గా కనమర్లపూడి రమేష్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు శాఖమూరి రమేష్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య బచ్చలకూరి నాగరాజు అంజని బోయిన వేణు రాయపూడి నవీన్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



# ఆకుల లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఓంకార్ నగర్ అసోసియేషన్ సభ్యులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం,మియాపూర్ డివిజన్, ఓంకార్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా ఓంకార్ నగర్ అసోసియేషన్ సభ్యులు పత్తి భాష శివ, జి.సురేష్ కుమార్, కే. సమ్మయ్య ,కే. దశరథ్, ఎం. యశ్వంత్ ,జి. సంతోష్, కుమార్ ,ఎస్. మల్లయ్య ,డి. సురేష్ ,కే. భాస్కర్ ,పి. రవి, జి. కిషన్ లు ఆకుల లక్ష్మణ్ ను శాలువాలతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కి అంకిత భావంతో పని చేసే లక్ష్మణ్ ముదిరాజ్ ఓంకార్ నగర్ బస్తి వాసుల అభివృద్ధికి సహకరించాలని, ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిన తెలుగు వెలుగు ఎన్.టి.ఆర్..

## బండి రమేష్, వి. జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళీలు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ టిడిపి పొలిటీబ్యూరో సభ్య లు,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్, నర్సింహరెడ్డి టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించు కుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజ యాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నా రు..ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యంగౌడ్,బి.యాదగిరి గౌడ్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివ రావు,కావూరి ప్రసాద్, నాగేశ్వరరావు



కె.నరేందర్ గౌడ్,కొడాలి శ్రీధర్,రాజే ష్,నల్లమల రమేష్,వేమూరి సాంబశి వరావు, యలమంచి ఉదయ్ కిరణ్,రవికుమార్,తలూరి రమేష్, ఎస్ఆర్ కెచౌదరి,మియాపూర్ డివిజన్ మహిళా నాయకురాలు యు. శాంత కుమారి,చందా నగర్ నాయకురాలు శాంత తో పాటు జర్నలిస్ట్ మారుతికుమార్,బి కృష్ణ,నర్సింగ్ రావు,మాణిక్యం,మహేష్ ముది రాజ్,ఢిల్లీభాయ్,కావూరి వినయ్,శశి కాంత్,శివ,స్వరూప్,కావూరి మధు' సురేష్,ఆనందరావు, రాము,వాసు, నర్సింహ రావు,వంశీ,ప్రభాకర్ రావు,భరత్, శివనంద్ రెడ్డి,సురేష్,వెంకటేష్,లక్ష్మీ, దోర్నాల రవికుమార్ గౌడ్, సురేష్ యాదవ్, కే. రాంబాబు, శ్రీకాంత్ రాయికోటి,పత్తి ప్రవీణ్ కుమార్, నరేందర్, సత్య రాజ్, మంగలినరసింహనారాయణరావ పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న బిజెపి






## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి

## కాంగ్రెస్ సీనియర్ నేతలు వీ హెచ్, కెపిఆర్

**చేర్యాల జనవరి 18 అక్షిత ప్రతినిధి:**

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీకృషి చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత వీ. హనుమంతరావు, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని వారన్నారు. ప్రపంచానికే మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి బిజెపి ప్రభుత్వం విలువ ఇవ్వడం లేదని విమర్శించారు. రాజ్యాంగానికి విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఆగం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం మల్లేశం, మండల అధ్యక్షులు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మహిళా పట్టణ అధ్యక్షురాలు వంగ జయ, జనగామ ఏఎంసీ చైర్మన్ బి శివరాజ్ యాదవ్, చేర్యాల ఏఎంసి చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఎం కృష్ణ, కొమురవెల్లి మండల అధ్యక్షులు ఎం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బందిగ రాకేష్ కృష్ణ, చిట్యాారి కమలాకర్, అందే నాని బాబు, కే సంతోష్ రెడ్డి, బి బాలరాజ్, మహేష్, ప్రకాష్, హరీష్, అర్జున్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మరియు మహిళా నాయకులు దాసరి కళావతి, తోళ్ల రాజేశ్వరి, చల్ల లతా రెడ్డి, ఎండి రేష్మ, సందీటి లక్ష్మి, విజయ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందరికీ పోష్ యాక్ట్-23 గురించి అవగాహన పరచాలి.

## అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో పనిచేసే మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులకు గురి అయిన వారు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు మండల సమైక్య మహిళలకు ఎన్జీవోలకుమహిళాఉద్యోగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూమహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలునిర్వహించాలన్నారు పదిమంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఉన్నచోట మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించడానికి మహిళలు ధైర్యంగా వారి పనులు వారు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ప్రతి శాఖ అధికారి హోటల్స్ షాపింగ్ మాల్స్ ప్రైవేట్ హాస్పిటల్స్ నన్ను కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 10 మంది కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థలలో చెందినవారు ఎలాంటి వేధింపులు జరిగిన జిల్లా స్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటీ లో ఫిర్యాదు చేసుకొనవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి మాట్లాడుతూ మహిళ ఉద్యోగి నెల ఇష్టానికి వ్యతిరేకంగా ఉండే ఎటువంటి లైంగిక చర్య అయిన పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల కిందికి వస్తుందని సెక్రటరీ శ్రీవాణి తెలిపారు. మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదుల కమిటీ కి అందజేయాలని తెలిపారు వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజులలో ఐసి కమిటీ మెంబర్లు పరిష్కరించడంజరుగుతుందని సెక్రటరీ తెలిపారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఉండి (ప్రభుత ,ప్రైవేటు) అధికారి ద్వారా జరిగిన లైంగిక వేధింపులకు గురి అయిన ఎడల స్థానిక ఫిర్యాదుల కమిటీకిఫిర్యాదుచేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఫిర్యాదు చేసే మహిళల యొక్క ప్రతి విషయాన్ని గోపయ్యగా ఉంచబడతాయని ఆమె తెలిపారు సంఘటన జరిగిన వెంటనే ఫిర్యాదు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఈ యొక్క సభ్యుల బాధ్యతలను వివరించడం జరిగింది వేధింపులకు గురి అయిన మహిళ మూడు నెలల కాలం లోపు ఫిర్యాదు చేసుకోవాలని ఆమె తెలిపారు జిల్లాలో ఉన్న ఎన్జీవోలు అందరూ జిల్లా మహిళా సమైక్యలు కూడా మహిళాచట్టాలపైమహిళలందరికీ అవగాహన పరచాలని ఆమె తెలిపారు మహిళలకు వికలాంగులకు పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించబడతాయని దానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఫోన్ చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు అమ్మాయిలు తెలియని వ్యక్తులతో అస్సలు మాట్లాడవద్దని సోషల్ మీడియా ఇది వాడు రావట్లే సోషల్ మీడియా ఇంస్టాగ్రాము లలో వచ్చేఫేక్.సమాచారాలకు సమాధానం ఇవ్వవద్దని ఆమె విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్మన్ శిరీష, సభ్యులు లత ,అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు ,జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది ,ఎన్జీవోలు, డిఎల్ఎస్ఎ, సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి...!





## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలో జరుగుతోన్న కొత్త ఆహార భద్రత కార్డుల(రేషన్ కార్డులు) సర్వే తీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కుటుంబాల ఆదాయం, ఆస్తులు, పొలాల వంటి తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హులకు పకడ్బందీగా పథకాలను అమలు చేయాలని, నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని ఖిలాషాపూర్ లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అశ్వరావుపల్లి గ్రామ పంచాయతీలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ



ఆదర్శ పాఠశాలల కింద గుర్తించిన పనుల పురోగతిలో భాగంగా మిగిలిన పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ఇంకా ఏమైనా మరమ్మతుల పనులు ఉంటే ఆయా పనులను వెంటనే గుర్తించి, ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, డీఎస్సీడీఓ విక్రమ్, మండల ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం సిపిఎం ఆఫీస్ లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో 2025 జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరు గ్యారెంటీల్ హామీ ఇచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థి, యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, ముసిలయ్య, చెన్నామోని శంకర్, మండల విజయ్, జంగిలి ప్రభుదాసు, బోడ యాదగిరి, ఎర్రుల వీరేష్, చెన్నామోని రాఘవేందర్, సయ్యద్ రజాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మహాసభల వాల్ పోస్టర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్,అయినా పూర్ గ్రామంలో ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారి,పుల్లంపల్లి సాయిలు, కాలువల రాజు, సున్నం యాదగిరి, దయ్యాల అనిల్, సీఐటీయూ నాయకులు అకెం కిషన్, అమాలి సంఘం, గ్రామ అధ్యక్షులు దండు రవీందర్, దండు బాల్ నరసయ్య, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న (సోమవారం) ప్రజావాణి రద్దు...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకి సంబంధించి... (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) జరుగుతున్న సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున... సోమవారం (ఈ నెల 20న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమని ంచి... 20వ తేదిన సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి:

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని తిరుమలయపల్లి గ్రామంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడలు కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, పరుగు పందెం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం డైరెక్టర్ మచ్చ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలపై ధ్యాస పెట్టి పుట్టిన ఊరికి పేరు తేవాలని వారు యువతను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కుమారస్వామి, నెహ్రూ యువాకేంద్రం వాలెంటర్ నవీన్, క్రీడాకారులు, గ్రామస్తులు యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు



# బీసీ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రునాయక్

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం 2025 నూతన క్యాలెండర్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ కుల గణనాలనులను విజయవంతంగా పూర్తి చేసి రానున్న పంచాయతీ మరియు మున్సిపాలిటీ ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పించి బీసీల రాజకీయ అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గం బీసీల మెరుగైన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, గుండగాని వెంకన్న, డోర్నకల్ నియోజకవర్గం బీసి అధ్యక్షులు



ముత్యం రాకేష్, మరిపెడ మండల బీసీ అధ్యక్షులు ఉప్పల రమేష్, కార్యదర్శి కొత్తకొండ భరత్, నరసింహులపేట మండలం కుల సంఘ అధ్యక్షులు అల్వాల ఉపేందర్ గుంటి రవి బీసి యువ నాయకులు పవన్ . సాయి , తాదురి రమేష్, అర్జున్ ,సాయి ,ఉమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బహీనవర్గాలకు పాలన లో భాగస్వామ్యం కల్పించిన ఎన్టీఆర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన టిడిపి వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాశికంటి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ. 25 సంవత్సరాల క్రితం వెలసిన ఎన్టీఆర్ నగర్ కాలనీకి నాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాల సహకరించిన విషయాన్ని గ్రామ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వడ్నాల నరేందర్, ముంద్రాతి శరత్ బాబు, లాసాని నరసింగరావు, కొత్తపల్లి యాదగిరి, అడుప మహేష్, బొల్లం నరేష్ కర్రు రాజేందర్, ఎల్లంశెట్టి వీరస్వామి, బొల్లం భాగ్య పాల్గొన్నారు.

# 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

**శఖటాలు,స్టాల్స్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొనిసమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సంస్కృతికకార్యక్రమాలు నిర్వహించాలని,మున్సిపల్ శాఖ త్రాగునీరు,శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ జనార్దన్ రెడ్డి ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ భూమి పూజ...!

## బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణ భూమి పూజ చేస్తున్నట్లు గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం గొప్ప విషయమని... బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజాపాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదాడి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే నిర్వహించారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కండిషన్లు ఏమీ లేవని%ా% పేదవారైనా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, పేదవారి ఇంటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి, జనగమ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. పదేళ్లు ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం ఎదురుచూసి ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నేల కూల్చి ఆ నేల పై ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నారని తెలియజేశారు. గత పది ఏళ్ల నుండి రేషన్ కార్డులు... రాక ప్రజలు ఇబ్బందులకు గురైన పట్టించుకునే నాధుడే లేడని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగుతుంది... ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాస పేట రవీందర్ రెడ్డి, బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, దాచేపల్లి నర్సింగరావు, గణపురం నాగేష్ ,మట్టి బాలరాజు, నల్ల మహేందర్ , గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, వద్ది ఎల్లయ్య, అల్వాల ఎల్లయ్య, పర్వతం యాదగిరి,ఉపేందర్ రెడ్డి, బాబు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా మంతని శివ యాదవ్

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల ఎంఆర్ఆర్ యువసేన మంచాల మండల అధ్యక్షుడిగా అస్మత్ పూర్ గ్రామానికి చెందిన మంతని శివ యాదవ్ నియామకం అయ్యారు. శనివారం రోజున అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ఆర్ యువసేన ప్రతినిధులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సామజిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,ఎంఆర్ఆర్ యువసేన నియోజకవర్గ ఇంఛార్జ్ గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్ పాత్లోత్ శ్రీనివాస్ నాయక్,పెర్క మూర్తి ,ఏర్పుల రాజు, ఓరుగంటి లింగం గౌడ్, బద్దుల ఐలయ్య, మార సురేష్,యశమోని శేఖర్,బూరుగు ఐలేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, కసరమోని రాజేష్ యాదవ్, సొప్పరి దశరథ, కిషన్ నాయక్, రావుల నాగరాజు,పాండాల శ్రీనివాస్, పుట్ట తిరుమల్, నరేందర్ రెడ్డి,మాదం ప్రభాకర్, జనార్దన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి

## తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్

కోదాడ అక్షిత ప్రతినిధి



తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు, డాక్టర్ సుబ్బారావు, వేమూరి సుధాకర్, రావెళ్ల కృష్ణారావు వేమూరి విద్యాసాగర్ కొల్లు వెంకటేశ్వరరావు, గౌని శ్రీనివాస్, గద్దె మురళి, చింతల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుంచి ప్రజలను రక్షిద్దాం...!

## అఖిలపక్ష పార్టీల నాయకుల తీర్మానం...!!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

కోతుల స్వైర విహారంతో... జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో పాటు... బచ్చన్నపేట గోపాల్ నగర్, బీడీ కాలనీ ప్రజలు భయాందోళలు చెందుతున్నారు. కోతులు ఇళ్లలోకి జొరబడి ఏది దొరికితే అది ఎత్తుకెళ్లుతున్నాయని... ప్రజలను బెదిరిస్తూ... మీదపడి కరుస్తున్నాయని... చేతిలోనో, సంచిలోనో ఏదైనా తీసుకుని వీధుల్లో నడుస్తున్న... వారి పైనా దాడి చేసి గాయపర్చుతున్నాయని... ఆవేదన చెందుతున్నారు. కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని పలు పార్టీల నాయకులు, గ్రామస్థులు సమావేశమై చర్చించారు. బోన్లు రెడీ చేపించి, కోతులు పట్టేవారిని పిలిపించి కోతులను పట్టించి, అటవీ ప్రాంతంలో వదలాలని అందరూ కలిసి తీర్మానించారు... ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకులు వేముల బాలరాజు, కొండి వెంకట్ రెడ్డి, నల్లగొని బాలకిషన్ గౌడ్, బోడ కుంటి మల్లయ్య, కొత్తపల్లి రాజయ్య, కోడూరి మహాత్మ చారి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, పందెం నగేష్, బొమ్మెన ఆంజనేయులు, ఎండి షంషేర్, రాపల్లి వెంకటేష్, అల్వాల ఎల్లయ్య, పడిగెల కరుణాకర్, కంఠం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నడిగూడెం, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరంగుల వీరన్న, పల్లపు నాగేశ్వరరావు, దుర్గారావు, గుడిపల్లి సీతయ్య, చిలికేశ్వరపు లింగరాజు, బూరుగడ్డ తామస్, కొల్లు గణేష్, నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వవర్ధంతి ఘనంగా నిర్వహించి ఆ మహనీయుడికి ఘననివాళు లు అర్పించినారు. ఈ కార్యక్రమానికి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ హాజరై ప్రజలకు వారు ముఖ్యమంత్రి గా వున్న సమయంలో పేదవారికి కిలో రెండు రూపాయల బియ్యం పక్కా గృహాలు జనతా వస్త్రాలు రైతులకు 50 రూపాయకు కరెంట్ బడుగు బలహీన వర్గాలకి రాజకీయాల్లో పెద్ద పీట వేసిన ఘనత వారిదని వారు చేసిన ప్రజాకర్షణ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత నాయకులు మల్లెంపాటి లహరిన్ మండల నాయకులు నామాప్రసాద్ కొప్పులవెంకట్రావు మల్లీడి భాగ్యమ్మ యడ్లపల్లి కార్తీక్ నరాటి బాలక్రిష్ణ మల్లీడి రమేష్ ఉయ్యాల ఉపేందర్ పుసులూరి రమేష్ ఆళ్ల కిరణ్ మల్లీడి నాగేశ్వరరావు ఆలేటి రంగయ్య దడిదల రమేష్ గొల్లపూడి వెంకన్న వల్లపిన్ని మోహన్ రావు ఆలేటి రంగయ్య వల్లపిన్ని మోహన్ రావు రమావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చగొట్టొద్దు.. ఉన్మాద వ్యాఖ్యలేంటి?

## మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

## ఓయూ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

## ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ

ఉస్మానియా యూనివర్శిటీ, అక్షిత ప్రతినిధి :




ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగపైన భౌతికంగా, వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ. .మందకృష్ణ మాదిగపైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను, ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది. ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలా రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల శ్రీనివాస్ మాదిగ, ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, జమ్మిశేడు మహేష్ మాదిగ, అనిల్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా క్రికెట్ విజేత కొత్తపేట

శాలిగౌరారం, అక్షిత న్యూస్ :

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో కొత్తపేట జట్టుకు మొదటి బహుమతి, పెర్కకొండారం జట్టుకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో ఈరోజు ఫైనల్ మ్యాచ్ గెలుపొందిన కొత్తపేట టీం కు మొదటి బహుమతి మరియు పెర్కకొండారం టీమ్ కు ద్వితీయ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. గెలుపొందిన జట్లకు నగదు పారితోషికం తో పాటుశీల్డను నిర్వహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నూక కిషోర్ యాదవ్, శంకర్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ శేగ్గెం శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నూక జానయ్య, దుబ్బ వెంకన్న, వేముల బాలరాజు, ఉస్మానియా జెఏసీ నాయకులు దేవరకొండ నరేష్, పుల్లం శంకర్, క్రీడాకారులు నిర్వాహకులు నూక మిత్రసేన్, రమేష్, శివ, వెంకన్న, వీరేందర్, అంజి తదితరులు పాల్గొన్నారు.